# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |

సంపుటి: 01 | సంచిక: 323 | హైదరాబాద్ | శుక్రవారం | 09-05-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# హైడ్రా అంటే కూల్చడమే కాదు

## ఆస్తుల రక్షణ, విపత్తుల నిర్వహణ కూడా..!

రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసింది..



- హైడ్రా అధికారులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ..
- హైడ్రా అంటే పేదల ఇళ్లను కూల్చుతుందని కొంతమంది చిత్రీకరిస్తున్నారు.

## ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు

- 'ఆపరేషన్ సింధూర్' పై భారత సైన్యం విజయవంతం
- పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి
- పాకిస్తాన్ ప్రజల అసంతృప్తి, భారత్ పై విమర్శలు



ఉద్యోగం వచ్చిందన్న సంబరం లేకుండా చేస్తోంది

## కాంగ్రెస్ ప్రభుత్వం

వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



## కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి





# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది

100 మంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టాం

## పాకిస్థాన్ రెచ్చగొడితే వెనక్కి తగ్గేదే లేదు

- ఆపరేషన్ సిందూర్ విజయం ప్రశంసనీయం
- సాయుధ దళాలు పరాక్రమాన్ని అభినందిస్తున్న
- ప్రపంచం మొత్తం భారతదేశం ధైర్యాన్ని చూసింది
- ఈ దాడిలో అమాయకులు చనిపోలేదు
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు


**హైదరాబాద్ మే 09(ప్రజాక్షేత్రం):**

ఆపరేషన్ సిందూర్ విజయం ప్రశంసనీయమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మన సాయుధ దళాలు నిన్న తీసుకున్న చర్యకు, వారు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమాన్ని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఓ కార్యక్రమంలో మాట్లాడిన రక్షణ మంత్రి పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలను మన దళాలు ధ్వంసం చేసిన విధానం మనందరికీ గర్వకారణమన్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఖచ్చితత్వంతో నిర్వహించారన్నారు. ఈ ఆపరేషన్‌లో 9 ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయని.. పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు

...మిగితా 2లో

## కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టుల దాడి

- ల్యాండ్‌మైన్ పేలుడు, ముగ్గురు పోలీసులు మృతి
- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉద్రిక్తత



## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా.. అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తాం..!





# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది

మొదటిపేజీ తరువాయి

మరణించారని స్పష్టం చేశారు. ఇందులో ఏ అమాయకుడు కూడా చనిపోలేదని రాజ్‌నాథ్‌సింగ్ పునరుద్ఘాటించారు. మన దళాల వద్ద అద్భుతమైన ఆయుధాలు ఉండటం వల్ల ఇది సాధ్యమైందన్నారు. నిన్న ప్రపంచం మొత్తం భారతదేశం ధైర్యాన్ని చూసిందన్నారు. భారత్ తనను తాను రక్షించుకోవడానికి దాడులు చేసింది. మన సైన్యం అత్యంత తెగువ చూపిందని కొనియాడారు.

అంతకు ముందు.. ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ 'ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు ఆపరేషన్ వివరాలను గురువారం ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష భేటీలో వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. పహల్గాంలో అమాయక పౌరులను పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకలపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోన్న పాకిస్థాన్‌కు గట్టిగా బదులు చెప్పింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడింది.

## ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు

- 'ఆపరేషన్ సింధూర్' పై భారత సైన్యం విజయవంతం
- పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి
- పాకిస్తాన్ ప్రజల అసంతృప్తి, భారత్ పై విమర్శలు

హైదరాబాద్ మే 09(ప్రజాక్షేత్రం):


ఖమ్మం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాలకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేదలకు ఉచిత వైద్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం ఇకపై హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన స్పష్టం చేశారు. మెడికల్ కళాశాల కోసం ఇద్దరు మంత్రులు ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదలు, ప్రజల కోసం పనిచేస్తుందని, పాలకుల కోసం, దొరల కోసం పనిచేసేది కాదని ఆయన తేల్చి చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 9065 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని, తమ ప్రభుత్వం 8 కొత్త కళాశాలలు, వాటి భవనాలను మంజూరు చేసిందని భట్టి విక్రమార్క తెలిపారు. వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. 2014 నుంచి పదేళ్ల పాటు తెలంగాణ కోసమే పట్టించుకున్నామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య విద్య కోసం కేవలం 5950 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే ఆ మొత్తాన్ని రెట్టింపు చేసి 11482 కోట్లు ఖర్చు చేసిందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. వరంగల్‌లో అడ్డగోలుగా మాట్లాడిన కేసీఆర్‌కు ఈ లెక్కలు తెలియాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను గాలికి వదిలేసిందని, ఆరోగ్యశ్రీని కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 90 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు పేదలను గాలికి వదిలేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తోందని ఆయన చెప్పారు. వైద్యంతో పాటు విద్యకు కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని, రెసిడెన్షియల్ స్కూల్ బిల్లులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ తాము 58 అంతర్జాతీయ స్థాయి పాఠశాలలకు శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు. పేదలకు 22500 కోట్ల రూపాయలతో 4 లక్షలకు పైగా ఇళ్లను అందిస్తున్నామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.

22 వేల కోట్ల రూపాయల రుణ మాఫీని ఒక్కసారే చేశామని, సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేస్తే రాజీవ్ కెనాల్ ద్వారా 100 కోట్లు కేటాయించి నీళ్లందించామని ఆయన చెప్పారు. విలాసవంతమైన జీవితం గడుపుతున్న రాజకీయ పార్టీలు బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, రూపాయి రూపాయి పోగేసి ప్రజల కోసం ఖర్చు పెడుతున్నామని ఆయన అన్నారు. ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో కమిటీ వేశామని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీఆర్ఎస్ వక్రీకరించిందని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి కూడా పన్ను వేయకుండా అభివృద్ధి చేస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్ మాదిరిగా భయపెట్టి పాలన చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, కుంగిపోయే కాళేశ్వరం వంటి ప్రాజెక్ట్‌ల కోసం వ్యయం చేయలేదని ఆయన అన్నారు. లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టుగా చేసేది తమ ప్రభుత్వం కాదని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను విస్మరించిందని విమర్శించారు. ఆర్థిక మంత్రి తల తాకట్టు పెట్టి విద్యా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కొన్ని మెడికల్ కళాశాలలను వదిలేసి పోయిందని, మెడికల్ కళాశాలలకు వెయ్యి కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మెడికల్ శాఖను గాడిలో పెడుతోందని ఆయన అన్నారు. విద్యా, వైద్యానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఖమ్మంలో మెడికల్ కళాశాల అద్భుతంగా నిర్మాణం జరగబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టుల దాడి



హైదరాబాద్ మే 09(ప్రజాక్షేత్రం): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి మావోయిస్టుల ఉనికిని గుర్తుచేసే విషాద ఘటన చోటుచేసుకుంది. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ముగ్గురు పోలీసులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే, మావోయిస్టులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నారన్న ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు, భద్రతా దళాలు తెల్లవారుజాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలో మావోయిస్టుల తాకిడి ఎదురవ్వగా, ఇరువర్గాల మధ్య తీవ్ర కాల్పులు చోటుచేసుకున్నాయి.

ఈ దాడిని పక్కాగా ప్లాన్ చేసిన మావోయిస్టులు, పోలీసులను ల్యాండ్‌మైన్ ఉన్న ప్రదేశానికి దారి మళ్లించి, అతి తక్కువ సమయంలోనే దాన్ని పేల్చేశారు. పేలుడులో ముగ్గురు పోలీసులకు తీవ్ర గాయాలు కావడంతో, వారు స్పాట్‌లోనే మరణించారు. ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేస్తున్నారు. ఈ దాడి మావోయిస్టుల చర్యల్లో తీవ్రతను మరోసారి బయటపెట్టింది.

# హైడ్రా అంటే కూల్చడమే కాదు

- ఆస్తుల రక్షణ, విపత్తుల నిర్వహణ కూడా..!
- రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసింది..
- హైడ్రా అధికారులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ..
- హైడ్రా అంటే పేదల ఇళ్లను కూల్చుతుందని కొంతమంది చిత్రీకరిస్తున్నారు.



హైదరాబాద్ మే 09(ప్రజాక్షేత్రం):

హైదరాబాద్ లోని బుద్ధ భవన్ సెకండ్ బ్లాక్ భవనంలో ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఏర్పాటు చేసిన సభలో పాల్గొని, హైడ్రా ఏర్పాటు పట్ల తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసిందని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఇది కీలకమైన అడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన హైడ్రా అధికారులను మనస్ఫూర్తిగా అభినందించారు. అలాగే, దేశ ప్రజలు ఆమోదించిన రాజ్యాంగంలో ఇప్పటివరకు 100కి పైగా సవరణలు చేశామని, ఇది దేశ పరిపాలనలో అవసరమైన మార్పులను సూచించే సంకేతమని అయన అన్నారు. చాలా ముఖ్యమంత్రులు గతంలో సవరణలు చేసి, చట్టాలు రూపొందించారని.. అదే ధోరణిలో ప్రభుత్వ వ్యవస్థల్లో సమన్వయం అవసరమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఇక హైదరాబాద్ నగర నిర్మాణం గురించి మాట్లాడుతూ.. నిజాం పాలనలో వరదలు రావడంతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య సహకారంతో జంట జలాశయాలు నిర్మించారని, నిజాం పాలనలో ఏర్పడిన గొప్ప నిర్మాణాలు నేటికీ నిలిచివున్నాయన్నారు. కానీ, మనం ఇప్పుడు పాతదాన్ని వదిలేసి కొత్త ప్రాంతాల వైపు వెళ్తున్నామని.. "ఓల్డ్ సిటీ అంటే.. ఒరిజినల్ సిటీ" అని, దానిపై మనం బాధ్యత వహించాలని అన్నారు. అలాగే హైడ్రా గురించి అపోహలు పెంచుతున్న కొందరిపై సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హైడ్రా అంటే కేవలం కూల్చడమే కాదు. అది ఆస్తుల రక్షణ, విపత్తుల సమయంలో స్పందించే ఒక వ్యవస్థ" అని అన్నారు. వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు ప్రవహించి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అప్పట్లో వారికి రూ. 10వేలు ఇచ్చారు.. కానీ, వారి ఆస్తులు లక్షల్లో కోల్పోయారు.. ఇది మన దౌర్భాగ్యం అని అన్నారు.

అలాగే చెరువులు, నాలాల కబ్జా గురించి మాట్లాడుతూ.. నగరంలోని చెరువులు, నాలాలు పూర్తిగా ఆక్రమించబడ్డాయి. 'లేక్ వ్యూ' పేరుతో చెరువుల్లో ఇళ్లు కడుతున్నారు. ఇటువంటి ఆక్రమణలే వరదలకు కారణం అవుతున్నాయని అన్నారు. "మూసీ నది మనకు వరం" అని వ్యాఖ్యానించిన సీఎం, సబర్మతి, యమునాలను పునరుద్ధరించినట్లే, మూసీ నదిని కూడా పునరుద్ధరించుకోవచ్చు. ఇందులో తప్పేమీ లేదు. ప్రకృతి పరిరక్షణకు హైడ్రా అవసరం అని అన్నారు. అలాగే రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై వచ్చిన విమర్శలకు సమాధానమిచ్చిన సీఎం.. 400 ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయాలని అనుకుంటే, అది ప్రకృతిని దెబ్బతీయడమంటున్నారు. కానీ, నిజంగా రియల్ ఎస్టేట్ అభివృద్ధి కావాలంటే ప్రకృతిని పరిరక్షించాల్సిందే అన్నారు చివరిగా హైడ్రా మీద నిందలు మోపుతున్న వారిని పట్టించుకోనని స్పష్టం చేసిన సీఎం, ప్రకృతి మీద మన బాధ్యతను గుర్తించి, సమన్వయం ఉన్న పరిపాలన ద్వారా ప్రజలకు సేవ చేయడమే హైడ్రా లక్ష్యం అని వ్యాఖ్యానించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి



హైదరాబాద్ మే 09(ప్రజాక్షేత్రం):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం నిర్వహించారు. ఈ దిశ సమావేశానికి ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం పరిశ్రములు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు. ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తి చేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి ఎంపీ తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఎంపీ నిధుల నుంచి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లఫ్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025 26 లో మంజూరు అవుతుందని తెలిపారు.

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్ఫ్లవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల అకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఎంపీ ఆదేశించారు. మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.

ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు మంజూరైన నిధులు, లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహార యాత్రలకు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీకి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామ పంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించాడు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం.

ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగిన సూచనలు చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ట్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు.

జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు. 10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని, బాల్య వివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం వచ్చిందన్న సంబరం లేకుండా చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం

- వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్ మే 09(ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జెటివోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితిని వివరిస్తూప్రభుత్వంపై ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జెటివోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి అని ఎద్దేవా చేశారు.కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయమని విమర్శించారు. కొండంత సంతోషంతో హైదరాబాద్‌కు రావడం, నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతుందని తెలిపారు. పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ప్రచార ఆర్భాటం పక్కన పెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా.. సంక్షేమ పథకాలను అమలు చేస్తాం..!

నల్లగొండ మే 09(ప్రజాక్షేత్రం):

జిల్లా నకిరేకల్ MPDO కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సన్న బియ్యంతో పాటు, అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో మేము వెనకడుగు వేయము అని ఆయన పేర్కొన్నారు.

అలాగే భూభారతి చట్టంపై మాట్లాడిన మంత్రి.. ఇది గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, దేశానికే ఇది ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరించనున్నారని వెల్లడించారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పార్టీ, కులం, మతం అనే అర్హతలు అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుంటున్నారని, ఇక నుంచి జరగబోయే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఖాయం అని అన్నారు.



# పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయం అందించడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం

- పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రైవేటు హాస్పిటల్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సదుపాయం
- పెద్దపల్లి ఎమ్మెల్యే సి. హెచ్ విజయరమణ రావు

**పెద్దపల్లి, మే 08(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర నిరుపేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయం అందించడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు అన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగగానే 51 కోట్లు మంజూరు చేశారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ పదిహేను నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారని అన్నారు. ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ పదిహేను నెలల కాలంలో అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చడం జరిగిందని అన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేసుకునేదని ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగింది అన్నారు. సుమారు 40 మందికి జనరల్ సర్జరీలు కూడా జరిగాయి అన్నారు. గతంలో డెంటల్ కు సంబంధించిన పరికరాలు డాక్టర్లు లేక ప్రైవేటు ఆస్పత్రి వైపు మొగ్గు చూపేవారని ప్రస్తుతం డెంటల్ కు సంబంధించిన పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండి ఒక్క నెలలోనే సుమారు



300 మందికి డెంటల్ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో గుండె పరీక్షలు చేయించుకుంటే సుమారు 4,500 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా ఉన్నాయి అన్నారు. టుడికో, ఈసీజీ తోపాటు ఎంజీయోగ్రామ్ పరీక్షలు కూడా డాక్టర్లు చేస్తున్నారని పేర్కొన్నారు. నెలకు సుమారు 200 మంది గుండె సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుత కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ప్రభుత్వ దవాఖానాలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు, డెలివరీలు, తదితర వైద్యం అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు ఆరోగ్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి

**శంకర్ పల్లి మే 08(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధి సింగాపూర్ వార్డులో గురువారం బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను శంకర్ పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి క్రికెట్ కోచ్ రంజి ప్లేయర్స్ మల్లికార్జున్ ను అభినందించారు. మాజీ ఎంపీపీ వారితో క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో బొడ్డు పాపిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరపై యావత్ భారత్ గర్వపడుతుంది...

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి....
- ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం.
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి.

**నర్సంపేట, మే 08(ప్రజాక్షేత్రం):** నర్సంపేట పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అని, సుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే సుజాత లాంటి కొంతమంది, అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు ? ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది, కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా ? సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల ? సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని, సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం అని హెచ్చరించారు. ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం, దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్యంతో రోగాన పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 08(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ మధ్యన ఈగల్ ప్లైవుడ్ కంపెనీ తో ప్రజలు ప్రతిరోజు కాలుష్యం వెదజల్లడంతో ప్రజలు రోగాల పాలైన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయా గ్రామాల ద్విచక్ర వాహనదారులు లారీ డ్రైవర్లు అనేక ఇబ్బందుల పాలవుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు, షాబాద్ మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్లు దూరంలో జాతీయ రహదారికి 20 గజాల దూరాన, ఈ ప్లైవుడ్ కంపెనీ గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ కంపెనీని ఏర్పాటు చేశారు, అయినప్పటికీ ప్రతిరోజు కాలుష్యం వెదజల్లడంతో రోడ్డు పైన వెళ్తున్న ప్రజలు కాలుష్యం తో ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. కంది నుండి జాతీయ రహదారి కర్నూల్, కడప, వెళ్లి లారీ డ్రైవర్లకు ఈ కాలుష్యంతో తాము అనేక రోగాల బారిన పడుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో కాలుష్యం పీల్చుకొని తమ ప్రాణాలను ఈగల్ కంపెనీ వారు యజమానులు పట్టించుకోకపోవడంతో కాలుష్యం పీల్చుకొని తమ ప్రాణాలను బలే బలే తీసుకుంటున్నారని లారీ డ్రైవర్లు విమర్శిస్తున్నారు, గత రెండు సంవత్సరాల క్రితం ఈ కాలుష్యం కూరలతో రోగాల బారినపడిన ప్రజలను ఉద్దేశించి పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించిన ప్లైవుడ్ కంపెనీ యజమాని దీంతో నిజ నిజాలు రాసిన పత్రిక విలేకరులపై రైవుడ్ కంపెనీ యజమాని పోలీసులతో కుమ్మక్కై రాసిన వార్తకు స్పందన కరువైన రోజులు కూడా ఉన్నాయి దీంతో నిజ నిజాలు రాసిన పత్రిక విలేకరులపై పోలీస్ స్టేషన్లో దరఖాస్తులు చేసిన కూడా పట్టించుకోకపోవడం తో ఈ ప్లైవుడ్ కంపెనీ యజమానులు ఇష్టానుసారంగా మనుషుల ప్రాణాలతో చెలగడం మాడుతున్నారు ఇప్పటికైనా కాలుష్యాన్ని తగ్గిస్తే రోడ్డుపై వెళ్లే ప్రజలు వాన దారులు ద్విచక్ర వాహనదారులు రోగాల బారిన పడకుండా ఆస్కారం ఉందని డ్రైవరు, ప్రజలు, కాలుష్యాన్ని తగ్గించాలని ఉన్నత అధికారులు కోరుతున్నారు.




## ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు గుణపాఠం చెప్పిన భారత్

- మోడీ,ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి
- అశ్వినీ రాధమ్మ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వనపర్తి

**పెద్దమందడి 08(ప్రజాక్షేత్రం):** ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ధన్యవాదములు తెలియజేస్తున్నానని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆ రాధమ్మ మాట్లాడుతూ.. పాక్ లోని ప్రజాప్రతినిదులు, ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ, తీవ్రవాదాన్ని పెంచుతున్నారని మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి, నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సింధూరం తుడిచారు. ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత



సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 80 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని, లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పార్టీల కతీతంగా, ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా సంఘీభావం తెలపాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్వినీ రాధమ్మ అన్నారు.



## వేముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ప్రోగ్రాం నిర్వహించిన ఎంపీడీఓ సయ్యద్ ఖాన్

**ఎర్రవల్లి,మే 08(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల గ్రామంలో ఎర్రవల్లి మండల ఎంపీడీఓ సయ్యద్ ఖాన్ ఆద్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చాల గొప్పదని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు వస్తయాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యద్ ఖాన్,పంచాయితీ సెక్రటరీ శ్రీ వాణీ,కాంగ్రెస్ నాయకులు బాబు,సుందర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్జాగూడ సమీపంలో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 08(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మిర్జాగూడ, రెవెన్యూ సమీపంలో, కోస్గి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాదు నుండి కోస్గి వెళ్తుండగా ప్రమాదం జరిగింది, బస్సు రన్నింగ్ లోనే ఉండగా బస్సు కమాన్ పట్టిలు విరిగిపోవడంతో బస్సు అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకుపోయింది, బస్సు డ్రైవర్ అప్రమతం కావడంతో పెను ప్రమాదం తప్పింది, ప్రయాణికులు స్వల్ప గాయాలు కావడంతో ప్రయాణికులను, అంబులెన్స్ లో చేవెళ్ల ప్రభుత్వ, ఆసుపత్రికి తరలించారు బస్సులో సుమారు 100 మంది ప్రయా



ణికులు ఉన్నట్లు సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఆ ఆడబిడ్డల కన్నీటికి ప్రతికారమే ఆపరేషన్ సింధుర్

**మంగరాయి వెంకటేష్ ఆర్టిఐ పోరం యాక్టివిటీస్ జిల్లా అధ్యక్షుడు**



**అడ్డాకుల 08(ప్రజాక్షేత్రం):** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా, పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన ఆపరేషన్ సింధూర్ ను మనస్పూర్తిగా స్వాగతిస్తున్నామని ఆర్టిఐ ఫోరం యాక్టివిటీస్ జిల్లా అధ్యక్షులు & వీ ఎన్ కే న్యూస్ కరస్పాండెంట్ మంగరాయి వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగరాయి మాట్లాడుతూ... ఆపరేషన్ సింధుర్ ఈ పేరు వెనకాల చాలా అర్థం ఉంది. అదేమిటంటే పహాల్గం లో పర్యటకులను తుపాకులతో చుట్టుమట్టిన ఉగ్రముఖ పురుషులనే లక్ష్యంగా చేసుకొని, దాడి చేసింది. పేర్లు, మతం, అడగడం తో పాటు కాళీమా చదివించి మరీ ప్రాణాలు తీశారు. పిల్లల కళ్ళముందే తండ్రిని, భార్య చూస్తుండగానే భర్తను, చంపి మరణ హోమం సృష్టించారు. ఓ నవవధువుతో సహా చాలామంది ఆడబిడ్డలను వితంతువులను చేశారు.. హిందూ సంప్రదయం ప్రకారం, వివాహిత మహిళలు తమ నుదుటి మీద పెట్టుకునే బొట్టు(సింధూరం)ను ఎంతో పవిత్రంగా వివాహానికి గుర్తుగా భావిస్తుంటారు. అంతటి విలువైన బొట్టును కోల్పోయిన మహిళల కన్నీటికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకుంటున్నమనే ఉద్దేశంతో సైనిక చర్యకు ఆపరేషన్ సింధూర్ అనే పేరు పెట్టారు. ఆపరేషన్ సింధూరపై ప్రకటన చేస్తూ భారత ఆర్మీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలో కూడా ఈ ఉద్దేశం స్పష్టమవుతుంది. ఆ చిత్రంలో సింధూర్ అనే పదం ఆంగ్లంలో రాసి ఉండగా అందులోని రెండు 'ఓ' ల్లో ఒకదాని స్థానంలో సింధూరంతో నిండిన ఓ గిన్నెను ఉంచారు. ఆ గిన్నె నుంచి కొంత సింధూరం చెల్లా చెదరుగా పడి ఉన్నట్లు డిజైన్ చేశారు. మహిళలు తమ సింధూరాన్ని కోల్పోయారనే అర్థం వచ్చేలా అది ఉంది. ఇక ఆ ఫోటోకు జస్టిస్ సర్వోదు జైహింద్ అనే శీర్షిక ఇవ్వడంతో ఆ పేరు వెనుక ఉద్దేశం అర్థం అయింది. భారత్ తో పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఇప్పుడు పాకిస్తాన్ కు అర్థమైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ కు ఇండియన్ ఆర్మీ తగిన బుద్ధి చెప్పింది. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద అంతానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడనున్నాయి. ఈ సందర్భంగా భారత సైన్యానికి, ఆర్మీ చీఫ్ కు సెల్యూట్, మరియు అభినందనలు తెలియజేసిన.....మంగరాయి వెంకటేష్ ఆర్టిఐ ఫోరం యాక్టివిటీస్ జిల్లా అధ్యక్షులు & వీ ఎం కె న్యూస్ కరస్పాండెంట్ మహబూబ్నగర్.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంకుల రాములు చిత్రపటానికి నివాళి

**తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**పెద్దమందడి మే 08(ప్రజాక్షేత్రం)** వనపర్తి జిల్లాపెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంకుల రాములు మరణ వార్త గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెంకుల రాములు చిత్రపటానికి నివాళులర్పించారు. పెంకుల రాములు మరణించిన సమయంలో జపాన్ పర్యటనలో ఉండటం వలన రాలేకపోయానని తెలిపారు. పెంకుల రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వార్డ్ మెంబర్ గా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పెంకుల రాములు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెంకుల రాములు కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలబడుతుందని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సీనియర్ నాయకులు మార్చ రవి కుమార్ , నరేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.



# మణిగిల్ల గ్రామంలో ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

- విన్నర్ గా మణిగిల్ల క్రీడాకారులు
- రన్నర్ గా పెద్దమందడి టీం
- బహుమతులు ప్రధానం చేసిన ఎస్ఐ శివకుమార్

**పెద్దమందడి మే 08(ప్రజాక్షేత్రం):** వనపర్తి పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో గ్రామ దేవత పెద్ద దేవర్ల పండుగ సందర్భం గా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం తో ముగిశాయి. గ్రామంలో పెద్దమ్మ పండుగ సందర్భంగా ఈ పోటీలను గ్రామస్తులు నిర్వహించారని ఈ పోటీల్లో మొత్తం జిల్లాలోని 30 క్రికెట్ టీం క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంత ఉత్కంఠభరితంగా గత వారం రోజుల నుంచి కొనసాగిన జిల్లా సాయి క్రికెట్ పోటీలు ఎట్టకేల కు గురువారం ఫైనల్ మ్యాచ్ లో మణిగిల్ల జిల్లా వర్సెస్ పెద్దమందడి క్రీడాకారులు తలపడగా ఈ ఫైనల్ మ్యాచ్ లో విన్నర్ గా మణిగిల్ల క్రీడాకారులు మొదటి బహుమతి పొందగా రెండవ స్థానంలో రన్నర్ గా పెద్దమందడి క్రీడాకారులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీల లో గెలుపొం దిన క్రీడాకారులకు పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సై శివకుమార్ ఆ గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి. బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ జ్ఞానేశ్వర్ తో పాటు మణిగిల్ల గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లా సానికి ఎంతో దోహదపడతాయని విద్యతో పాటు క్రీడారంగంలో ప్రతి ఒక్కరు రాణించాలని ఆయన



విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి ఒక్కరు క్రీడాకారులుగా ప్ర తిభవంతులుగా ప్రతిభ చూపించి వివిధ క్రీడల్లో నైపుణ్యం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

**ప్రత్తిపాడు, ఏప్రిల్ 08 (ప్రజాక్షేత్రం ):**సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఐలాజ్ రాష్ట్ర కార్యదర్శి బుగత శివ అన్నారు. స్థానిక తహశీల్థార్ కార్యాలయం ఎదుట సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి అరెస్టును ఖండిస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వా ర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీ ల్థార్ కె.పుణ్యవతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాసినందుకు సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజ యరెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లి భయానక వాతా వరణాన్ని సృష్టించి అరెస్టు చేశారన్నారు. పోలీసుల తీరుకు ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుం డా ఆయన్ని పోలీసులు అరెస్టు చేయడం దారుణ మన్నారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ ఈ తరహాలో అరెస్టులు చేయడం సరికాదన్నారు.తక్షణమే ధనుం జయరెడ్డిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు సోర్నపూడి సోమేశ్వరరావు, ప్రగడ రామకృష్ణ, ప్రత్తి శ్రీనివాస రావు, బర్ల లోవరాజు, తుమ్మల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.





## పోరాటాల ధీరుడు మద్ది కాయల ఓంకార్.

**నర్సంపేట మే 08(ప్రజాక్షేత్రం ):**పేదలు, బడుగు బలహీన వర్గాల బహుజన రాజ్యం కోసం పరిత పించిన నేతగా అమరజీవి మద్దికాయల ఓంకార్ ఎన్నో పోరాటాలను నిర్మించారని, వారి పోరాటాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని, పోరాటాల ధీరునిగా కీర్తి ప్రతిష్టలను పొందినారని ఖానాపూర్ ఎంసిపిఐ యు మండల కార్యదర్శి కలకొ ట్ల యాదగిరి అన్నారు. గురువారం అశోక నగరంలో మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ గోడపత్రికలను పార్టీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి మాట్లాడుతూ... అమ రజీవి ఓంకార్ తన జీవిత కాలమంతా పెట్టుబడి దారీ వర్గానికి వ్యతిరేకంగా, కార్మిక కర్షక లోకానికి మద్దతుగా ఎర్రజెండాలను ఏకం చేయడానికి అనేక ప్రయత్నాలు చేశారని, కమ్యూనిస్టుల ఐక్యతే ప్రధా నంగా వారు పనిచేశారని అన్నారు. ఈ నెల 12వ తేదీన గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ వద్ద గల 125 అడుగుల స్మారక స్థూపం వద్ద అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వా ర్షికోత్సవాల ప్రారంభ సభ ఉంటుందని, ఈ సభకు యువజనలు మేధావులు కమ్యూనిస్టు అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గొర్రె సామ్యూల్, గణిపాక నరసయ్య, కలకోట్ల నరసమ్మ, ఎల్లమ్మ, గిద్దె సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు.



చౌటుప్పల్ మే 08(ప్రజాక్షేత్రం):చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సంగం నరసింహులు, సహాయ కా ర్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధి కారిగా మండారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ఆయన కృత జ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్ర బృందం..!

**1992 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం అందజేత**

**సుల్తానాబాద్, మే 08(ప్రజాక్షేత్రం):**గత తొమ్మిది రోజుల క్రితం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కన్నాల సురేష్ అనారోగ్యంతో మరణించడంతో, తోటి 1992 పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియ జేసి,కుటుంబ సభ్యులకు 10,500 రూపాయల ఆర్థిక సహాయం మరియు 10000/రూపాయల నిత్యవసర సరుకులు మిట్టపల్లి ప్రవీణ్ చేతుల మీదుగా అందజేశా రు. అనంతరం మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ బాల్య మిత్రుని మరణం తీరని లోటని, వారి కుటుంబానికి అండగా ఉంటామని ఓదార్చారు. ఈ కుటుంబానికి సహాయం చేసిన కందునూరి కుమార్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజబీంకర్ శ్రీనివాస్, కామని వెంకట రమణ, విజయ్, సర్వర్ పాషా, క్యాంపు శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు..!

**సుల్తానాబాద్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో బర్త్ డే వేడుకలు**


**సుల్తానాబాద్, మే 08(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ఎస్ యుఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని అని కొనియాడారు. నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రా న్ని సాధించిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ అని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారా యణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్,అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్ తది తరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డకు పెళ్ళికానుక

**వలిగొండ మే 8(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రాపాక గ్రామానికి చెందిన సిరికొండ రమేష్ కుమార్తె సౌమ్య వివాహము మండల కేంద్రంలో శివ సాయి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి జిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదింటి ఆడపడుచు పెళ్లి కానుకగా వధువు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్, సిరికొండ జాంగిర్, సిరికొండ మల్లేష్ నరసింహ, బిక్షపతి, గోపాల్, తది తరులు పాల్గొన్నారు.





## నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ఛైర్మెన్ టి. అంజినయ్య సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుని మర్యాద పూర్వక కలయిక

**ఎమ్మిగనూరు మే 08(ప్రజాక్షేత్రం ):**రూ రల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుని నేషనల్ హ్యూమన్ రైట్స్ పరిరక్షణ కమిషన్ కర్నూలు జిల్లా చైర్మన్ తలారి అంజినయ్య మర్యాద పూ ర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మిగనూరు మండల పరిధిలో ఉన్నటువంటి పలు సమ స్యల పైన చర్చించడం జరిగింది. మరియు ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు తాలుక ఇంచార్జి గిడ్డయ్య మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.




## జయహో భారత్.... సెల్యూట్ ఇండియన్ ఆర్మీ

- పెద్దాపురం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు పోలే శ్రీనివాస్ ఆర్మీ
- తలకొండపల్లి యువ నాయకుడు సురేష్ సూర్య ఇండియన్

షాద్ నగర్ మే 08(ప్రజాక్షేత్రం):పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రముకల 9 స్థావరాలను 25 ని మిషాల్లో భారత సైన్యం దాదాపు 80 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు దాడులు జరిగినప్పుడు మాక్ డ్రిల్ చాల ఉపయోగపడుతుందని వారు తెలియజేస్తూ....పహాల్గం ఉగ్రదాడికి తగిన ప్రతిగా భారత సైన్యం నిర్దిష్టంగా ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపిన విధానం ఈ చర్యలో అమాయక పౌరులకు ఏవిధమైన హాని కలగకుండా, కేవలం ఉగ్రవాద స్థా వరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం తన నైతిక విధేయతనునిరూ పించుకుంది. ఉగ్రవాదంపై పోరాటంలో న్యాయమైన మార్గాలను అవలంబించినం దుకు భారత ప్రభుత్వాన్ని, ముఖ్యంగా భారత సైన్యాన్ని అభినందించారు భారత సైన్యం చూపిన నియంత్రణ, నైపుణ్యం, మరియు నైతిక విలువలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



## భారత ప్రధాని మోదీ సార్ క్షేమం కోసం ఇండియన్ ఆర్మీ గెలుపు కోసం సుదర్శన హోమం

**సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్**

**శంకర్ పల్లి మున్సిపల్ మే8(ప్రజాక్షేత్రం):** భారత ప్రధాని నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఉండాలని పహాల్గం యుద్ధంలో ఇండియా గెలవాలని సుదర్శన హోమం చేయడం జరి గిందని శంకర్ పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలో అంతప్ప గూడ గ్రామంలోని మల్లికార్జున బ్రమరాం బిక ఆలయంలో ఏకాదశి సందర్భంగా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుదర్శన హోమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట చేసే యుద్ధానికి పేరు పెట్టిన నరేంద్ర మోదీ ని యావత్ ప్రపంచం అభినందిస్తుం దన్నారు. హిందూ ధర్మం ప్రకారం భారతీ యులు బొట్టుకు కాశయం జెండాకు ఇచ్చే విలువను ప్రపంచానికి చాటారన్నారు. మా నవత్వం లేకుండా ఉగ్రవాదులు 28 మంది చంపడం చాలా బాధాకరమని వారిని మట్టు పెట్టే దాకా విశ్రమించను అని దేశానికి ఇచ్చిన మాటను గుర్తు చేశారు. కాబట్టి ప్రతి హిందూ బంధువులు మోదీ క్షేమం కోసం ఆర్మీ గెలుపు కోసం ఆలయంలోనూ, ఆశ్రమాలలోను హోమాలు పూజలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వి వేనేంద్ర చారి, సభ్యులు కరటే రవి, నరసింహ గౌడ్, పూజారి శంకర చారి తదితరులు పాల్గొ న్నారు.

## రామగుండం సీపీ ని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే..!

**సుల్తానాబాద్, మే 08(ప్రజాక్షేత్రం):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ని సోమవారం రామగుండం కమి షనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మర్యా దపూర్వకంగా కలిసి,పుష్పగుచ్ఛం అందజే శారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ శాంతిభద్రతల యొక్క సమస్యలను మరింత పటిష్టం చేయాలని ఎమ్మెల్యే సీపీకి వివరిం చారు.




# ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై రైతులకు అవగాహన పరచండి

**ఏలూరు జిల్లా మే 08(ప్రజాక్షేత్రం):** వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన పర్చండి.కొల్లేరు ప్రజల విషయంలో మానవతా ధృక్పథంతో చూడాలి. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి. ఏలూరు, దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు అధికారులకు దిశా, నిర్ధేశం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన దెందులూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, పిఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్, రెవిన్యూ, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సుధీర్ఘ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గ అభివృద్ధిపై లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ అందుకు సంబంధించిన పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్ కు సంబంధించి 201419 చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు, 201924 సంబంధించిన పనులు వివరాలు పై సమీక్షిస్తూ పనులు చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టేందుకు ప్రతిపాధనలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొల్లేరు రైతులు విషయంలో మానవతా ధృక్పథంతో అటవీశాఖ అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బంది పడే ఏచర్యలను చేపట్టవద్దని సూచించారు. కొల్లేరుకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నియోజవర్గ అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలకు తోడు మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. జనుము, జీలుగ విత్తనాలు సరఫరాను ఎక్కువ మొత్తంలో చేపట్టి సంబంధిత వివరాలు రైతు సేవాకేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, తదితర సౌకర్యాలు కల్పిస్తే దెందులూరు , పెదవేగి మండలాల్లో90 శాతం మంది రైతులు ఆయిల్ పామ్ పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను కరపత్రాల ద్వారా అవగాహన పర్చాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు నియోజకవర్గం నాలుగు మండలాల్లో 5 వేల ఎకరాల చొప్పున డెమో ప్లాట్లు వేసేందుకు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ దిశగా ఒక మోడల్ గా ప్రకృతి వ్యవసాయాన్ని దెందులూరు నియోజకవర్గంలో తీసుకురావాలని సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీలకు చెరువులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. పెదవేగి మండలంలో దుగ్గిరాల, వంగూరు, దొండపాడు, పినకడిమి, జానంపేట, తదితర గ్రామాల్లో సుమారు 23 ఎకరాలు ఇరిగేషన్ స్థలం



ఖాళీగా ఉందని, అందుకు సంబంధించి ఎన్ఓసి సంబంధిత శాఖ ఇస్తే సిసిఎల్ఎ కు ప్రతిపాధనలు పంపి ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని సమకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా అధికారులు దృష్టి పెట్టాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో మార్గంలేని స్మశానవాటికలకు స్థలం గుర్తించి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. గుండుగొలను నుంచి ఏలూరు గోదావరి కాలువ చివరి వరకు కొంతమేర పూడిక తీసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చినుకులు పడుతుండటంతో రైతులు ఆంధోళన చెందుతున్నారని, ధాన్యం కాపాడుకునేందుకు అన్ని రైతు సేవాకేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయితీరాజ్ పరిధిలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, వివో, జిపి తదితర పనుల తీరు నివేదికను అందజేయాలని కోరారు. బి.సి. కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు అందించవలసిన వివిధ ఉపకరణాల విషయంపై తీసుకున్న చర్యలను విచారణ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్లపై ఆక్రమణలు తొలగించిన చోట వెంటనే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలన్నారు. పెదపాడు సబ్ స్టేషన్ సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రొయ్యిలు, చేపల చెరువులకు విద్యుత్ బిల్లుల విషయంలో ఇబ్బంది పెట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఇళ్ల స్థలాల లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానివి, ప్రారంభమైనవి లబ్దిదారుల జాబితాలు తయారుచేసి గ్రామ పంచాయితీల్లో ప్రదర్శించాలని సూచించారు. 201419 మధ్య ఇళ్లు మంజూరై పేమెంట్ జరగని ఇళ్లకు సంబంధించి నిధులు చెల్లింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన, తదితర శాఖల ద్వారా అమలవుతున్న ఆయా పథకాల వివరాలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనుము, జీలుగ గ్రీన్ మెన్యూరే సంబంధించి 10 వేల మెట్రిక్ టన్నులు కేటాయించగా ఇప్పటికే 4వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు అందాయని మిగిలినవి కూడా వారం రోజుల లోపు రానున్నాయన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1800 హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణకు లక్ష్యం నిర్దేశించడంజరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట విస్తీరణకు రైతుల్లో అవగాహన కలిగించేందుకు వర్క షాప్ నిర్వహించాలని ఉద్యాన, ఎపిఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు జిల్లాలో చర్యలు తీసుకున్నామన్నారు. మండలాల తహశీల్దార్లు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు కార్పొరేటర్ ముమ్మన అభినందనలు

**పెందుర్తి, మే 8(ప్రజాక్షేత్రం):**గ్రేటర్ విశాఖ నగర మేయర్ గాప్రమాణ స్వీకారం చేసి నగర మేయర్ గా బాధ్యతలు చేపట్టిన పీలా శ్రీనివాసరావు ని పెందుర్తి తన నివాసం నందు గురువారం నాడు పెందుర్తి బిజెపి నాయకులు జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. తన వార్డు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ ముమ్మన మేయర్ ను కోరారు. కార్యక్రమంలో బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, మరియు బిజెపి నాయకులు కంచిబోయిన వెంకట సంతోష్, విజయేంద్ర కృష్ణ, సుంకరి విజయశేఖర్, విద్యాసాగర్, కెవిఆర్, రాపర్తి వాసు, రాపర్తి దుర్గా ప్రసాద్,తవిటి నాయుడు, ముమ్మన సన్యాసిరావు, ముమ్మన సత్యనారాయణ, ముమ్మన శ్రీరామమూర్తి, మోహన్, శివ, కెవిఆర్లక్ష్మి, మాధవి, భవాని పాల్గొన్నారు




## లింగపాలెం శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలు

**ఏలూరు మే 08(ప్రజాక్షేత్రం):**లింగపాలెం శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం చైతన్య స్కూల్, ఎంపియుపి స్కూల్, మరియు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులచే జాతీయ గీతాలు పాడించడం జరిగినది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకుడు ఎస్ ఏ లతీఫ్ మరియు గ్రంథాలయ సిబ్బంది వారిచే నిర్వహించడం జరిగినది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా మే 08(ప్రజాక్షేత్రం):** జంగారెడ్డిగూడెం పట్టణంలో పేరంపేట రోడ్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్లినిక్ కాంపౌండ్ హాలుకు కూటమి నాయకులతో వైద్య అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్. కూటమి నాయకులు



## పేదలు అర్హులకే ఇందిరమ్మ ఇల్లు

**బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఏలే చంద్రశేఖర్**

**వలిగొండ మే 8(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణంలో అర్హులైనటువంటి నిరుపేదలకు మాత్రమే, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద ప్రజలకు ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి అని అన్నారు, మండల అధికారులు నిజమైన పేదలను గుర్తించి పారదర్శకంగా రాజీవ్ యువ వికాస పథకాన్ని వెంటనే



అమలు చేయాలని చంద్రశేఖర్ అన్నారు.

## కేజిహెచ్ సూపరిండెంట్ శివానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖుదాభాష

విశాఖపట్నం, మే 08(ప్రజాక్షేత్రం):కే జి హెచ్ హాస్పిటల్ సూపరిండెంట్ శివానంద్ ని కలిసి తేజ హాస్పిటల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు కోసం మరియు పేషెంట్లకు అందిస్తున్న అధునాతన వైద్యం కోసం క్లుప్తంగా చర్చించడం జరిగింది, శివానంద్ వచ్చిన తర్వాత కేజీహెచ్ హాస్పిటల్ లో అభివృద్ధి మరియు అందరి కి అందుబాటులో మెరుగైన వైద్యం మరియు ఎంతో అనుభవిజ్ఞులైన వైద్యులతో ప్రతి పేదవాడికి వైద్యం అందుతుందని ఇన్నర్ వ్యూ సబ్




ఎడిటర్ ఖుదా బాషా భాష పేర్కొన్నారు.

## భారత సైన్యానికి సెల్యూట్

- **ఆపరేషన్ సింధూర విజయం పాకిస్తానుకు కోలుకోని దెబ్బ**
- **శివసేన(ఉద్ధవ్ బాలా సాహెబ్ దాఖరే )పార్టీ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ బాబు**



**విశాఖపట్నం, మే 08(ప్రజాక్షేత్రం):** పహాల్గంలో పాకిస్తాన్ ఉగ్రమూకలు చేసిన దాష్టికానికి ప్రతీకగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర పేరిట నిర్వహించిన ఆపరేషన్ భారత్ సత్తాను పాకిస్తానికి రుచి చూపించిందన్నారు. ఉగ్రమూకలను ఏరి పారేయడంలో భారత సైన్యం ప్రదర్శించిన ధైర్య సాహసాలు అజరామరం. ఉగ్రదాడులకు పాల్పడిన, వారికి సహకరించిన దేశాలకు ప్రధానంగా పాకిస్తాన్ కు ఇదొక హెచ్చరిక లాంటిదని శివసేన ( ఉద్ధవ్ బాలా సాహెబ్ దాఖరే ) పార్టీ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ బాబు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కను సన్నలలో నిర్వహించిన ఆపరేషన్ సింధూరలో పాల్గొన్న ప్రతి భారతీయ సైనికుడికి పార్టీ తరపున చేస్తున్నామని తెలియజేశారు. ఉగ్రదాడిని నిరోధించడానికి భారత ప్రభుత్వానికి శివసేన(ఉద్ధవ్ బాలా సాహెబ్ దాకరే) ఎప్పుడూ అండగా ఉంటుందని ఓ ప్రకటనలో తెలియజేశారు.



## వధూవరులను ఆశీర్వదించిన పైల శేఖర్ రెడ్డి

**వలిగొండ మే 08(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన, ఉపసర్పంచ్ వడ్లకొండ నరసింహ కుమారుడు సందీప్ సౌమ్య వివాహానికి, భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైలశేఖర్ రెడ్డి, సాయి ఫంక్షన్ హాల్ లో నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు,



## సాక్షి ఎడిటర్ ఇంట్లో అక్రమ సోదాలు సరికాదు

**ఎమ్మార్వోకు జర్నలిస్ట్ సంఘాల వినతి**

**గాజువాక, మే 08(ప్రజాక్షేత్రం):**సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో అక్రమంగా సోదాలను ఖండిస్తున్నామని జర్నలిస్ట్ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం గాజువాక ఎమ్మార్మో తోట శ్రీవల్లి కి గురువారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. సాక్షాత్తు సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు అక్రమంగా సోదాలు నిర్వహించడం దారుణమని వారన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఒక ప్రముఖ పత్రిక ఎడిటర్తో దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమని, కూటమి ప్రభుత్వ అక్రమాలు, అవినీతిని సాక్షి వెలుగులో తీసుకొస్తోందన్న అక్కసు, కక్షతో పోలీసులతో భయపెట్టే ప్రయత్నం చేస్తోందని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ చర్యలకు దిగినట్లు పాత్రికేయ సంఘాలు ఆరోపించాయి. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి గొట్టలి పెట్టు గా అభివర్ణించాయి. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు సరికాదని వారు ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కె. రాము, ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక అధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్, ఏపీడబ్ల్యూజే గాజువాక అధ్యక్షుడు కోయిలాడ పరశురామ్, ఇరు యూనియన్ల నాయకులు కె. సూర్యప్రసాద్, బద్ది శిరీష, జి. రాంబాబు, గిరిబాబు, కిరణ్, సుధాకర్, రాజు, రమణ, శివ, మూర్తి, సాక్షి ప్రతినిధులు కె. పి. నాయుడు, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.




## ఇటీవల యాక్సిడెంట్ చనిపోయిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయలు అందించిన ధర్మాజీగూడెం స్టేట్ బ్యాంక్ బ్రాంచ్

**ఏలూరు జిల్లా మే 8(ప్రజాక్షేత్రం):** చంద్రు ప్రవీణ్ కుమార్ అనే యువకుడు రూ. 500లతో ధర్మాజీకుడు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ నందు పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారు. తర్వాత ప్రమాదవశాత్తు ఆ యువకుడు వంగూరు గోడౌన్స్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ రజనీకాంత్, రీజనల్ మేనేజర్ ప్రసాద్ ప్రమేయం తీసుకుని ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయించారు. క్లెయిమ్ ప్రాసెస్ అయిన తర్వాత ఇన్సూరెన్స్ కవరేజ్ డబ్బులు రూ. 1000000/ చెక్కును నామినీ అయిన మృతుడు అమ్మ చంద్రు రాజకుమారికి అందించడం జరిగిందిని తెలిపారు.

## అనారోగ్యంతో ఇంటివద్ద చికిత్స పొందుతున్న టిడిపి బూత్ అధ్యక్షులను పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మే 08(ప్రజాక్షేత్రం):**ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అనారోగ్యంతో ఇంటివద్ద చికిత్స పొందుతున్న 29వ వార్డు తెలుగుదేశం బూత్ అధ్యక్షులైన పల్లా మధు, అక్కరమాని సూరిబాబు ని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్యం అందేలా సహాయ సహకారాలు చేస్తానని, ముఖ్యమంత్రి సహాయ నిధి వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు ఇంచార్జి దువ్వి గోవిందరావు, 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు,29వ వార్డు మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ, జనసేన పార్టీ నేతలు మన్యాల శ్రీనివాస్ రావు, 29 జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దేవాడ శేఖర్, తెలుగుదేశం నాయకురాలు నర్సయమ్మ, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# ప్రభాస్‌ని పెళ్లి చేసుకుంటా

తెలుగు సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ ఎవరు అంటే వెంటనే వినిపించే పేరు ప్రభాస్. అంతేకాదు పాన్ ఇండియా పరంగా సూపర్ స్టార్ ఎవరు అంటే కూడా ముందుగా ఈ తెలుగు హీరో పేరు వినిపిస్తుంది. పాన్ ఇండియా పరంగా ప్రభాస్ కి ఎలాంటి క్రేజ్ ఉందో తెలిసిన విషయమే. సాధారణ అమ్మాయిలే కాదు హీరోయిన్స్ కూడా ప్రభాస్ అంటే ఎంతో ప్రేమిస్తారు. అంతలా అభిమానులను సొంతం చేసుకున్న ప్రభాస్ కు ఇంకా పెళ్లి కాకపోవడం గమనించతగ్గ విషయం. అయితే ఈ క్రమంలో ఒక స్టార్ హీరోయిన్ చెప్పిన వ్యాఖ్యలు ప్రస్తుతం అందరిని ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, సుమతో మాట్లాడుతూ, ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. సుమ ఆమెను అడిగిన ప్రశ్న "నీకు ఛాన్స్ వస్తే, ఎవరితో డేట్ చేస్తావు? ఎవరిని పెళ్లి చేసుకుంటావు?" అన్నది. ఈ ప్రశ్నకు ఫరియా అబ్దుల్లా అసలు ఆలోచించకుండా చాలా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చింది. "నేను పవన్ కల్యాణ్ తో డేటింగ్ చేస్తా, ప్రభాస్‌ను పెళ్లి చేసుకుంటా" అని ఫరియా చెప్పింది. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఈ హీరోయిన్ కూడా మా ప్రభాస్ ని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమైపోతోందా అంటూ ప్రభాస్ అభిమానులు సరదాగా కామెంట్లు పెడుతున్నారు.




# నా కొత్త ప్రయాణం ఆరంభం ..!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం శుభం సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ క్రమంలో ఈ అమ్మడు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫోటో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా ఆశ్చర్యపరుస్తుంది. "చాలా పెద్దదారే దాటిన.. కానీ ఈసారి బలంగా తయారయ్యా. ఇక కొత్త ప్రయాణం మొదలైంది".. అంటూ చివరిగా శుభం సినిమా రిలీజ్ డేట్ పెట్టి ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ షేర్ చేసింది. అయితే సమంత షేర్ చేసిన పోస్టులో. ఒక ఫోటోలో ఆమె దర్శకుడు రాజ్ తో కనిపించింది. గత కొద్దిరోజులుగా వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకుంటారు అన్న పుకార్లు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సమంత కింద ఇలాంటి క్యాప్షన్ పెట్టి పైన రాజ్ తో ఫోటో షేర్ చేయడంతో నిజంగానే సమంత ఇలా తన పెళ్లి గురించి చెబుతోంది అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.




# రవితేజ హీరోయిన్‌తో రామ్ డేటింగ్..!





మాస్ మహరాజా రవితేజ హీరోయిన్ భాగ్య శ్రీ భోర్సే గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది ఈ చిన్నది. మరాఠీ బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే కి తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్నకింగ్ డమ్ , దుల్కర్ సల్మాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కాంత వంటి చిత్రాల్లోనూ నటిస్తుంది. దీంతో పాటు మరో రెండు చిత్రాలు ఆమె చేతిలో ఉన్నాయి. ఒకవైపు తన గ్లామర్ తో , మరోవైపు డేటింగ్ రూమర్స్ తో భాగ్యశ్రీ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూ ఉంటుంది. గత కొద్ది రోజులుగా భాగ్య శ్రీ బోర్సే, రామ్ డేటింగ్‌లో ఉన్నారంటూ అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. వీరిద్దరూ రాపో 22 సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించిందని అనేక ప్రచారాలు జరుగుతున్నా దానిపై క్లారిటీ లేదు. తాజాగా రామ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రాపో 22 సినిమాలో భాగ్య శ్రీ ఫోటోని షేర్ చేస్తూ.. "హ్యాపీ బర్త్ డే ఈ ఏడాది నీకు ప్రేమ, విజయాలు, సంతోషం దక్కుతాయని ఆశిస్తున్నా. అందుకు నువ్వు అర్హురాలివి" అని రామ్ పోస్ట్ చేశారు. ఇప్పుడు ఆ ట్వీట్‌తో అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తుంది. వీరి మధ్య ప్రత్యేకమైన బంధం ఉండవచ్చని, అందుకే అలా షార్ట్ గా కోడ్ లాంగ్వేజ్‌లో ఏదో చెప్పి ఉంటాడని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# కాంతార 2 షూటింగ్‌లో మరో అపశ్రుతి



కాంతార2 సినిమాను ప్రమాదాలు వదలడం లేదు. మొన్నీమధ్య జూనియర్ ఆర్టిస్టులంతా బస్సులో వెళ్తుంటే కొల్లూరులో ఆ బస్సు బోల్తాపడి ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆ యాక్సిడెంట్ లో ఎవరూ ప్రాణాలు కోల్పోనప్పటికీ పలువురికి బాగా గాయాలయ్యాయి. ఆ తర్వాత సినిమా కోసమని వేసిన సెట్ గాలి వాన వల్ల కూలిపోయింది. సెట్ కూలినప్పుడు కూడా ప్రాణ నష్టమేమీ జరగలేదు. కానీ ఇప్పుడు తాజాగా కాంతార2 షూటింగ్ లో మరో ప్రమాదం జరిగింది. సినిమాలో నటిస్తున్న జూనియర్ ఆర్టిస్ట్ కపిల్ ప్రమాదావశాత్తూ నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన ఉడిపి జిల్లా బైందూరులోని కొల్లూరులో జరిగింది. షూటింగ్ అయిపోయాక టీమ్ తో కలిసి కొల్లూరులోని సౌపర్ణిక నదిలో స్విమ్మింగ్ కు వెళ్లాడు కపిల్. ఈత కొడుతున్న టైమ్ లో నది లోతు తెలియకపోవడంతో కపిల్ మునిగి చనిపోయాడు. కపిల్ మరణంతో కాంతార2 యూనిట్ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కొల్లూరు ప్రాంతంలో జరిగిన సంఘటన కావడంతో అక్కడి పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 21ఏళ్లు పూర్తి చేసుకున్న 'ఆర్య' సినిమా



అల్లు అర్జున్, సుకుమార్..వీరి కాంబినేషన్ కు ఉన్న క్రేజ్ చాలా స్పెషల్. వీరిద్దరి కలయికలో ఇప్పటికే నాలుగు సినిమాలు వచ్చాయి. ఆర్యతో మొదలైన వీరి ప్రయాణం ఆ తర్వాత ఆర్య2, పుష్ప, పుష్ప2 సినిమాలు చేసేలా చేసింది. వీరిద్దరూ కలిసి గత 21 ఏళ్లుగా సక్సెస్‌ఫుల్ జర్నీని కొనసాగిస్తున్నారు. 2004లో వీరి కలయికలో తెరకెక్కిన ఆర్య సినిమా రిలీజైంది. మే 7, 2004న థియేటర్లలో రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలవడమే కాకుండా బన్నీ సుకుమార్ మధ్య అనుబంధాన్ని కూడా పెంచింది. బన్నీ కెరీర్ లో స్పెషల్ సినిమాగా నిలిచిన ఈ సినిమా 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ ఎక్స్ లో కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ ఆర్య షూటింగ్ డేస్ ను గుర్తు చేశాడు. "ఆర్య అనేది కేవలం సినిమా మాత్రమే కాదని, తన జీవితాన్ని మార్చిన జర్నీకి నాంది అని, మీ ప్రేమకు, మెమొరీస్ కు ఎంతో కృతజ్ఞుడిని" అని అల్లు అర్జున్ పోస్ట్ చేశారు. అల్లు అర్జున్ షేర్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఈ పోస్ట్ కు అతని ఫ్యాన్స్ లైక్ చేస్తూ ఇలాంటి లవ్ స్టోరీ మళ్లీ చేయమని కామెంట్స్ చేస్తున్నారు



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330